విశాలాంధ్ర దిన పత్రిక
విడిగా ప్రతి 16 పైసలు
ఏజెంటుద్వారా/పోస్టుద్వారా

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-88	రు 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd No. H/VI/47

విశాలాంధ్ర

704775

మానవసేవకు ప్రతిబింబమే
జీవితబీమా ఏజెంటు
* భారతీయ జీవితబీమా సంస్థ
కొత్త మాధవరావు,
పాలసీదార్ల సేవా కేంద్రం విజయవాడ 1

సంపుటి 23 సంచిక 339 | విజయవాడ 9-3-74 శనివారం | 4 పేజీలు 16 పైసలు

ఇదీ లోకం

"5 కోట్ల విలువచేసే నా పరిశ్రమని జాతీయం చేసుకొని, నష్టపరిహారంగా బాకొక పదికోట్లుమాత్రం యిప్పించండి బాబుగారూ"

5 వ ప్రణాళికలో గిరిజనుల అభివృద్ధికి కృషి

మంత్రి బసిరెడ్డి వెల్లడి

రాజమండ్రి, మార్చి 8

5 వ ప్రణాళికలో వెనుకబడిన ప్రాంతాల గిరిజనుల అభివృద్ధికి ఎక్కువ మొత్తాలు కేటాయించబడ్డాయని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ పి బసిరెడ్డి తెలిపారు.

పరిశ్రమల అభివృద్ధి సంస్థ గోదావరి ప్లయువుడ్సు లిమిటెడ్ ఆధ్వర్యాన పత్తయి క్షరంగంలో నిర్మించబడుతున్న ఈ కర్మాగారాకు మిన్న ఆయన శంకుస్థాపనచేస్తూ పై విషయం వెల్లడించారు,

ప్రాంతీయ విభేదాలను, ఆర్థిక అసమానతలను తొలగించుటకు అన్ని కాలాల [illegible] తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అధ్యక్షత వహించారు.

గిరిజన ప్రాంతాల్లో గృహ పరిశ్రమలను ప్రోత్సహించుటకు, గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెంచుటకు యిటీవలనే రాష్ట్ర సహకార సంస్థను ఏర్పాటుచేయడం జరిగిందని, 5 వ ప్రణాళికా కాలంలో గిరిజనుల అభివృద్ధి కొరకు రు. 14 కోట్లు కేటాయించబడ్డాయని శ్రీ సుబ్బారావు తెలిపారు

రాష్ట్రపరిశ్రమల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ యం వి రత్నం మాట్లాడుతూ 5 వ ప్రణాళికా కాలంలో నెలకొక ప్రాజెక్టు చొప్పున ప్రారంభించుటకు కార్యక్రమం రూపొందించబడిందని ఇందుకు రు 230కోట్లు వ్యయమవుతుందని తెలిపారు

వియత్నాం ట్రేడ్ యూనియన్ మహాసభకు చైనా గైరుహాజరు

న్యూఢిల్లీ, మార్చి 8

హనోయ్‌లో ఫిబ్రవరి 11 వ తేదీ నుండి 14 వ తేదీవరకు జరిగిన వియత్‌నామ్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ తృతీయమహాసభకు చైనా ప్రతినిధివర్గం హాజరు కాకపోవడం గమనార్హం

ఈ మహాసభకు 27దేశాలనుండి సౌహార్ద్ర ప్రతినిధులు హాజరయ్యారు. చైనా ప్రతినిధి వర్గం మినహా అన్ని సోషలిస్టు దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు వీరిలో వున్నారు. భారతదేశంనుండి ఎ ఐ టి యు సి, సి ఐ టి యు ప్రతినిధులు కూడా మహాసభలో పాల్గొన్నారు

హనోయ్ మహాసభకు చైనా ప్రతినిధి వర్గం హాజరు కాకపోవడమేకాదు, చైనా ట్రేడ్ యూనియన్ తరపునకాని లేక ఏ ఇతర కార్మికసంస్థతరపునకాని మహాసభవిజయాన్ని ఆకాంక్షిస్తూ సందేశంకూడా పంపలేదు ఏదే కాలంలో చైనా సంబంధాల సంస్థ మాత్రం సందేశం పంపించింది.

వియత్నాంలో అమెరికా దురాక్రమణ యుద్ధ కారణంగా 13 సంవత్సరాల తర్వాత యిక్కడ ట్రేడ్‌యూనియన్ మహాసభ జరిగింది

అందువల్ల యీ మహాసభకు ప్రత్యేక ప్రాధాన్యత యివ్వబడింది. వియత్నాంపార్టీ, ప్రభుత్వ నాయకులు ప్రధాన మంత్రి ఫామ్ వాన్ డాంగ్, వియత్నామీస్ వర్కింగ్ పీపుల్స్ పార్టీ ప్రథమ కార్యదర్శి లీదువాన్ మహాసభ ప్రారంభం నుండి ఆఖరు వరకు పాల్గొన్నారంటే, మహాసభకు గల ప్రాధాన్యత స్పష్టం అవుతోంది. (బి పి ఎ)

త్వరలో కిరోసిన్ సరఫరా పరిస్థితి మెరుగు

జంటనగరాల్లో

హైదరాబాద్, మార్చి 8

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కిరోసిన్ సరఫరా పరిస్థితి త్వరలో మెరుగుపడుతుందని పౌర సరఫరాలశాఖ డైరెక్టర్ శ్రీ యం యస్ రాజాజీ నేడిక్కడ తెలిపారు

రిఫైనరీల నుండి సక్రమంగా కిరోసిన్ సరఫరా గాకపోవడంవల్ల జంట నగరాలకు అవసరమైన 90 కిలోలీటర్లకుగాను 60 కిలో లీటర్లు మాత్రమే అందుతున్నదని అన్నారు

క్షమాపణ చెప్పటానికి భుట్టో అంగీకారం

ఢాకా, మార్చి 7

పాకిస్తాన్ ప్రధాని భుట్టో త్వరలో జరప నున్న బంగ్లాదేశ్ పర్యటన సందర్భంగా లోగడ జరిగిన తప్పులకు పనులకు తాను బహిరంగా క్షమాపణ కోరుతుంటానని బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్ రహ్మాన్‌కు చెప్పినట్లు ఢాకాలో [illegible] విలేకరి తెలియజేశారు. గతాన్ని పూర్తిగా మరిచి పోయి క్రొత్తగా [illegible] ఉభయదేశాల వారు [illegible] వెలకొల్పుకోవాలని ముజిబుర్ రహమాన్ కు భుట్టో తెలిపారు యుద్ధ ఖైదీల [illegible] ప్రత్యేకించేందుకు భుట్టో ప్రయత్నించగా ముజిబ్ మధ్యలోనే అడుగువేసి "యుద్ధ ఖైదీలలో కొందరిపై మేమే విచారణ జరుపు తానని మీకు చెప్పలేదా" అని ముజిబ్ ప్రశ్నించాడు

విముక్తి పోరాటం జరుగుతుండగా పాకిస్తాన్ సైన్యాలు జరిపిన పైశాచిక చర్యలను, మారణకాండను గురించి యిప్పుడు ప్రజలు అంతగా [illegible] వాషింగ్టన్ పోస్ట్ పత్రికలో తెలిపారు. ఇస్లామ్ సమావేశానికి అనుకూలంగా [illegible] ఆక్రమంలో మత శక్తులు [illegible] ప్రోత్సాహం పొందవచ్చును కాని [illegible] భారతదేశంతో [illegible] పాకిస్తాన్ [illegible] చేస్తారు కాని [illegible] లైగ్ పార్టీ [illegible] సందర్భంలో [illegible] దేశాల [illegible] కార్యక్రమాల్లో [illegible] పైబడిన ఏదో ఒక రోజున [illegible] తప్పని పరిస్థితి ఏర్పడవచ్చునని తెలిపారు.

ఐరాసలో బంగ్లా సభ్యత్వం

ఏప్రిల్ నెలలో

జినీవా, మార్చి 7

ఏప్రిల్ 9 వ తేదీన ప్రారంభం కానున్న జినీవ జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో బంగ్లాదేశ్‌ను ఐరాసలో చేర్చుకునేందుకు అవకాశాలున్నాయని ఐరాస ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమ్ నేడిక్కడ తెలియజేశారు

నూనె సంక్షోభ పరిష్కారానికి అనుసరించవలసిన మార్గదర్శక సూత్రాలను కూడా ఈ సమావేశంలో రూపొందించవచ్చునని అన్నారు

కరువుకు గురైన పశ్చిమ ఆఫ్రికా దేశాలలో పర్యటించి మంగళవారంనాడు వాల్డ్‌హీమ్ యిక్కడికి వచ్చారు ఆయాదేశాలలో కరువు రక్కసికి పేదప్రజలు బలై పోతున్నారని అన్నారు [illegible] తీవ్రతను గురించి ప్రపంచ దేశాలకు తగినంత ముందుగా తెలియజేయడం జరుగలేదని అన్నారు

కొన్ని దేశాలలో మిగులు ఆహార ధాన్యాలు కుప్పలుకుప్పలుగా పడివున్నాయని అన్నాడు ఇటుక ఇంక ఉపాయాలు [illegible] ఆహార ధాన్యం రవాణాకు తీవ్రప్రతిబంధకంగా వుండటమే ఈ ఆహార ధాన్యాలు యిలా పడివుండడానికి కారణమని అన్నారు

ఇరాన్ ఇరాక్ సరిహద్దు సమస్యపై తన ప్రత్యేక ప్రతినిధి పేరును త్వరలో ప్రకటిస్తానని అన్నారు.

ఇరాక్ సరిహద్దులపై ఇరాన్ సైనికులదాడి

బాగ్దాద్ మార్చి 7

ఇరాక్ సరిహద్దులపై ఇరాన్ సైన్యాలు గతరాత్రి పెద్దఎత్తున దాడి జరిపాయని ఇరాక్ సైనిక కార్యాలయం విడుదల చేసిన ప్రకటన తెలిపింది మూడు బెటాలియన్ల ఇరాన్ సైనికులు టాంకుల ఫిరంగిదళాల సహాయంతో ఇరాక్ సరిహద్దులలో ప్రవేశించారని తెలిపింది

అయితే ఇరాక్ సైన్యాలు శత్రుదాడిని తిప్పికొట్టాయని పోరాటంలో పాల్గొన్న ఇరాన్ సైనికులలో సగంమంది తమ ప్రాణాలు పోయారని ఆ ప్రకటన తెలిపింది

మొత్తం 2½ గంటలపాటు పోరాటం జరిగింది ఇరాన్ సైనిక ఆఫీసర్లు ముగ్గురు మరణించారని ఏడుగురు సైనికులు గాయ పడ్డారని తెలిపింది

విద్యుదీకరణ పథకాలకు రు. 50 లక్షలు

శ్రీ రాజారామ్

వరంగల్, మార్చి 8

1974 75 వ సంవత్సరంలో తెలంగాణా గ్రామీణ ప్రాంతాల విద్యుదీకరణకు రు 59 లక్షలు ఖర్చుపెట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జి రాజారాం గత బుధవారంనాడు జనగామలో చెప్పారు.

వరంగల్‌జిల్లా పర్యటన సందర్భంగా జనగామ తాలూకా విద్యుచ్ఛక్తి వినియోగదారుల సభలో ఆయన ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు. వరంగల్ కు రు 7 లక్షలిస్తాయని, జనగామ తాలూకాలోని అన్ని గ్రామాలకు విద్యుదీకరణ జరుగుతుందని మంత్రి చెప్పారు.

డివిజన్ స్థాయిలో విద్యుచ్ఛక్తి సక్రమ సరఫరాకు సంప్రతింపుల కమిటీని నెలకొల్పే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని చెప్పారు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ఇరిగేషన్ బావులకు ప్రాధాన్యత యివ్వాలని కూడా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు

కేరళ ఉద్యోగులకు కరువుభత్యం త్వరలో పెంపు

శ్రీ అచ్యుతమీనన్ వెల్లడి

తిరువనంతపురం, మార్చి 8

ఇటీవల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం పెంచిన దృష్ట్యా కేరళ ప్రభుత్వం తన ఉద్యోగులకు కూడా కరువు భత్యం పెంచదలచిందని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ తెలియజేశారు

ఈ పెంపుదలకు సంబంధించి అధికార సమాచారం కేంద్ర ప్రభుత్వంనుండి అందిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై తుది నిర్ణయం చేస్తుందని ఆయన తెలిపారు

బంగ్లాదేశ్‌కు భారత్ సహాయం

న్యూఢిల్లీ, మార్చి 7

గ్రాంట్లు రుణాలరూపంగా యింతవరకు రు 210 కోట్లు భారత్ బంగ్లాదేశ్‌కుసహాయం చేసిందని నేడు లోక్‌సభలో విదేశవ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ తెలియజేశారు

రైల్వే వాగన్లు, కోచ్‌లు సంపులు కొనుగోలుచేయడానికి రు 2½ కోట్లు ప్రత్యేక బ్యాంకు రుణ సదుపాయం కల్పించబడిం దని, వస్త్రాల కొనుగోలుకుగాను సంవత్సరం కాలపరిమితితో రు 15 కోట్లు తాత్కాలిక బ్యాంకు సదుపాయం కూడా కల్పించబడిందని ఆయన తెల్పారు

బంగ్లాదేశ్‌కు చేసే సహాయంవలన భారత ఆర్థిక పరిస్థితిపై ఎల్లాంటి భారం లేదని ఆయన అన్నారు

ఢాకాలో బౌమెదిన్

ఢాకా మార్చి 8

అల్జీరియా అధ్యక్షుడు హుయారీ బౌమెదిన్ పాకిస్తాన్ పర్యటన ముగించుకొని నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు

బంగ్లాదేశ్ పాక్ గుర్తింపులో కీలక పాత్ర వహించిన బౌమెదిన్‌కు అధ్యక్షుడు మహమ్మదుల్లా ప్రధాని ముజిబ్, మంత్రులు, దౌత్యాధికారులు స్వాగతం పలికారు

మణిపూర్ మంత్రివర్గం విస్తరణ

ఇంఫాల్, మార్చి 8

అలీముద్దీన్ మంత్రివర్గంలో నేడు మరో 10మంది మంత్రులుచేరికతో విస్తరించబడింది

పదిమంది మంత్రుల్లో 6 గురు క్యాబినెట్ హోదా మంత్రులు, ముగ్గురుస్టేట్‌మంత్రులు, ఒక డిప్యూటీ మంత్రి వున్నారు

గవర్నర్ శ్రీ ఎల్ పి సింగ్ వీరితో రాజ్‌భవన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేయ బడిన ఉత్సవంలో ప్రమాణ స్వీకారం చేయించారు

కర్ణాటకలో సంయుక్త ఆందోళన

ప్రతిపక్షాల నిర్ణయం

బెంగుళూరు, మార్చి 8

అధిక ధరలు, అవినీతి నిరుద్యోగం దోపిడీలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాపితంగా సంయుక్త ఆందోళన నిర్వహించేందుకు కర్ణాటక ప్రతిపక్షాలు నిర్ణయించాయి

సంయుక్త ఆందోళన సందర్భంగా కమ్యూనిస్టు, మార్క్సిస్టు, సోషలిస్టు రిపబ్లికన్ పార్టీల ఆధ్వర్యాన ఇక్కడ ఈనెల 23 24 తేదీలలో "ప్రజా సదస్సు" నిర్వహిస్తారు

వచ్చేనెల ప్రారంభంలో పై పార్టీల సంయుక్త నాయకత్వాన "కర్ణాటక బంద్"కు పిలుపు ఇస్తారు

ప్రతిపక్షాల సంయుక్త ఆందోళనవల్ల [illegible] దని ప్రతిపక్ష ప్రతినిధులు తెలిపారు.

సోవియట్ శాస్త్రవేత్త మృతి

మాస్కో, మార్చి 8

ప్రముఖ సోవియట్ శాస్త్రవేత్త పీటర్ అనోకిన్ మాస్కోలో గత బుధవారం మరణించారని ప్రావ్దా తెలిపింది ఆయన వయసు 77

కేరళలో లక్ష టన్నుల ధాన్యం నిలువ

తిరువనంతపురం, మార్చి 8

ఈసంవత్సరం మార్చి 1 నాటికి రాష్ట్రంలోని ఆహార కార్పొరేషన్ గోడౌన్లలో లక్ష 11 వేల టన్నుల ఆహార ధాన్యాలు నిలువ వున్నాయని కేరళ పౌర సరఫరాల మంత్రి శ్రీ కరుణాకరన్ నేడు శాసనసభలో వెల్లడించారు

1972-73 లో రాష్ట్రంలో 20½ లక్షల టన్నుల వడ్లు పండాయని అందులో దాదాపు 4 శాతం లెవీ క్రింద సేకరించామని ఆయన తెలిపారు

చౌక డిపోల ద్వారా సరఫరా చేసే ఆహార ధాన్యాల ధరలు తగ్గించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం ముందు లేదన్నారు

అమెరికన్ యుద్ధోన్మాదులకు పెకింగ్ వత్తాసు

—ప్రావ్దా విమర్శ

మాస్కో, మార్చి 8

డిగోగార్షియాలో సైనిక స్థావరం పెట్టి ఆసియాలో ఉద్రిక్తతను పెంచే అమెరికన్ యుద్ధోన్మాదులవిధానానికి పెకింగ్ నాయకులు సానుభూతి చూపుతున్నారు మౌనంగా వత్తాసు ఇస్తున్నారు అని ప్రావ్దా నేడు విమర్శించింది

ఆసియాలో పరిస్థితిబట్టి అక్కడ శాంతి యుత సహకార అభివృద్ధి జరగాలి ఆ ఖండంలోని దేశాలన్నిటికీ నిజమైన భద్రత కావాలి అంతేగాని అక్కడ సైనికస్థావర నిర్మాణం ఉద్రిక్తతల తీవ్రతరమవడం కాదు కావలసింది అని తెలిపింది.

విజయనగర్ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం

కర్ణాటక శాసన మండలిలో మంత్రి వివరణ

బెంగుళూరు, మార్చి 8

5 వ ప్రణాళికలో విజయనగర్ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టేది లేదని కేంద్రం నుండి కర్ణాటక ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం అందలేదని శాసన మండలిలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎస్ యం కృష్ణ నేడు తెలియజేశారు

వాస్తవానికి 5 వ ప్రణాళిక ముసాయిదాలో రు 3 వందల కోట్ల వ్యయమయ్యే యీ ప్రాజెక్టు చేర్చబడిందని, ప్రభుత్వ పెట్టుబడుల సంస్థ తాత్కాలికంగా ఆమోదించిందని ఆయన తెలిపారు.

కాలేజీల్లో బోధనా పద్ధతి సంస్కరించాలి

ఆంధ్రా యూనివర్శిటీ కాలేజి ప్రిన్సిపల్‌ల మహాసభలో సూచన

విశాఖపట్నం మార్చి 8

కాలేజీల్లో విద్యార్థులకు బోధించే పద్ధతుల్లో అవకతవకలు తొలగించాలి, లెక్చరర్ ఏకబిగిన ప్రసంగించడం కాకుండా "ప్రసంగంతో సంభాషణ-సంభాషణతో చర్చ" రీతిలో ఉండాలి

నేడిక్కడి ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపల్‌ల మహాసభలో అందరి ప్రసంగాల్లో ప్రధానాంశం అదే మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభను వైస్‌ఛాన్సలర్ శ్రీ బుల్లయ్య ప్రారంభోత్సవం చేశారు. క్లాసులో విద్యార్థులతో మాట్లాడి వారి నుంచి కూడా నేర్చుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు "సుదీర్ఘ అనుభవం ఉన్నంత మాత్రాన తాను సర్వజ్ఞుడనని ఏ టీచరూ అనుకోలేడు" అన్నారు

నిర్ణయాలకువచ్చేటంతో విద్యార్థులనుండి టీచర్లవరకూ అందరి పాత్ర ఉండేట్టు చూడాలని డి పి ఐ శ్రీ వి రామచంద్రన్ ప్రిన్సిపాల్‌కు విజ్ఞప్తిచేశారు కాలేజీ టీచర్ల కోర్సులనుపునర్వ్యవస్థీకరించి,ఆధునిక బోధనా పద్ధతుల ప్రవేశపెట్టడానికి తాము చేస్తున్న కృషిని రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా మండలి కాలేజీల విభాగాధిపతి శ్రీ బి వి శంకరరావు వివరించారు

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు రు. 2 కోట్లు

నర్సరావుపేటలో సాగర్ కుడికాలువ ఆయకట్టుదార్ల మహాసభ డిమాండ్

నర్సరావుపేట మార్చి 8 సంకో కోరింది

కాలువ చివర వున్న ఆయకట్టు ప్రాంతానికి నీరు సక్రమంగా అందక [illegible] మరో 10 వేల ఎకరాల మాగాణి సాగుకు నీరు అందక [illegible] వాగులగుండా వృధాగా పోతున్న నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలద్వారా మళ్ళించడానికి ప్రభుత్వం వెంటనే రు 2 కోట్లు నిధిని [illegible] సాగర్ కుడికాలువ ఆయకట్టుదార్ల సంఘం మహాసభ నేడిక్కడ కోరింది

గత [illegible] నుండి మెట్టసాగును మాగాణి సాగుగాను [illegible] గామా పడితేరియా [illegible] మెట్ట లేక మాగాణి సాగుగా [illegible] సాగుచేస్తున్న భూమిని అదే సాగుగా [illegible] మళ్ళీ ఆ భూమి వర్గీకరణను [illegible] చేయాలనికూడా మహాసభ మరో తీర్మా

ఆయకట్టుదార్ల సమస్యల పరిష్కారానికి రైతు ప్రతినిధులతో ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని కోరారు.

[illegible] కాలువలో మిగిలి ఉన్న పనిని (12,13 14 ½ బ్లాకుల పనిని) పూర్తిచేయడానికి వెంటనే చర్యలు ప్రారంభించాలని మహాసభ కోరింది

సంఘం అధ్యక్షులు శ్రీ టి దొరస్వామయ్య అధ్యక్షత వహిస్తూ రైతు సమస్యలను రాజకీయ దృష్టితో చూడక వాటిని వెంటనే పరిష్కరించాలని [illegible]

[illegible] శ్రీ ఎం [illegible] తన [illegible] పెద్దిరాజు [illegible] చేయాలని కోరారు

శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ ఎర్రనాటి వెంకట్రావు (శాసన సభ్యులు) వేదిక నలంకరించారు

ఆక్రమిత ప్రాంతాలనుండిఇజ్రాయిల్ ఉపసంహరించుకోకపోతే పశ్చిమాసియాలో తిరిగి ఘర్షణ

సోవియట్, సిరియాల సంయుక్త ప్రకటన హెచ్చరిక

డమాస్కస్, మార్చి 8

అన్ని ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయిల్ తన సైనికులను ఉపసంహరించకపోతే, కొత్త ఘర్షణలు ప్రారంభమౌతాయనీ పర్యవసానంగా పశ్చిమాసియాలోను, ప్రపంచంలోను శాంతి భద్రతలకు ప్రమాదం ఏర్పడుతుందనీ సోవియట్ యూనియన్, సిరియాలు హెచ్చరించాయి

సోవియట్ యూనియన్ విదేశాంగమంత్రి ఆంద్రేగ్రోమికో గత తొమ్మిది రోజులలోను చర్చలు జరిపిన అనంతరం నిన్న రాత్రి యిక్కడ విడుదల చేయబడిన సంయుక్త ప్రకటనలోపై హెచ్చరిక చేశారు ఈప్రకటన విడుదల చేయడానికి ముందు రెండుసార్లు గ్రోమికో, సిరియా నాయకులు చర్చలు జరిపారు

వర్తమాన అంతర్జాతీయ పరిస్థితులపై వారుజరిపిన చర్చలలో అక్టోబరుయుద్ధానంతర పశ్చిమాసియా పరిణామాలకు ప్రత్యేక ప్రాధాన్యత యిచ్చినట్లు ఆ ప్రకటన తెలిపింది

అన్ని ఆక్రమిత అరబ్బు భూభాగాల నుండి ఇజ్రాయిల్ సైనికులను ఉపసంహరించి పాలస్తీనా ప్రజల న్యాయసమ్మతమైన జాతీయ హక్కులను గుర్తిస్తేకాని పశ్చిమాసియాలో సుస్థిరమైన, న్యాయ సమ్మతమైన శాంతి నెలకొనదని వారు స్పష్టీకరించారు.

సిరియా భూభాగాలను విముక్తి చేయడానికి అన్ని పద్ధతులను వినియోగించే హక్కు సిరియాకు ఉందని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు,

భవిష్యత్తులో విముక్తి చెయ్యబడిన పాలస్తీనా ప్రాంతాల్లో పాలస్తీనా ప్రజల అధీనంలోనే వుండటం జరుగుతుందని జోర్డాన్ ప్రభుత్వానికవాటిని యివ్వడం జరగదని పాలస్తీనా గెరిల్లాల నాయకుడు యాస్సర్ అరాఫత్‌కు గ్రోమికో మాస్కో వెళ్ళడానికిముందు హామీ యిచ్చినట్లు డమాస్కస్‌లోని విశ్వసనీయ వర్గాలు నేడు తెలియజేశాయి

కొద్ది రోజులక్రితం గ్రోమికోఅరాఫత్‌ను కైరోలో కలుసుకున్నారు

పశ్చిమాసియా సమస్య సుస్థిర పరిష్కారంలో స్పష్టమైన నిర్దిష్ట దశలలో గోలన్ రంగంలో ఇజ్రాయిల్-సిరియా సైనికుల యుద్ధ విరమణ తొలిచర్య కాగలదని ఆ ప్రకటనలో తెలిపారు

గ్రోమికో మాస్కో రాక

మాస్కో మార్చి 7

సోవియట్ విదేశాంగశాఖ మంత్రి ఆంద్రి గ్రోమికో ఈజిప్టు, సిరియాలలో అధికార పర్యటన అనంతరం నేడిక్కడికి వచ్చారని పెటికా తెలియజేసింది

భారత్‌లో అమెరికా ఉపాధ్యక్షుని పర్యటన

వాషింగ్టన్, మార్చి 8

భారతదేశంలో పర్యటించవలసిందిగా భారత ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని అమెరికా ఉపాధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డ్ అంగీకరించారు

వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ టి యన్ కౌల్ నిన్న ఫోర్డును కలుసుకొని భారత ప్రభుత్వ ఆహ్వానాన్ని అందజేశారు. ఫోర్డు పర్యటనతేదీని, కార్యక్రమాన్ని త్వరలో నిర్ణయిస్తారు

పుదుచ్చేరి శాసనసభ సమావేశానికి డిమాండ్

పుదుచ్చేరి మార్చి 8

పుదుచ్చేరి కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ దనకాంత్‌రాత్ డి యం కె లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ ఫరూక్ మారికర్ శ్రీ కామిశెట్టి (ఇం [illegible] పుదుచ్చేరి గవర్నరును నేడు కలుసుకొని యీ నెలాఖరులోగా రాష్ట్ర శాసనసభను సమావేశపరచవలసిందిగా కోరారు

ప్రస్తుతంవున్న ప్రభుత్వానికిఅధికారంలో వుండాలని నైతికంగాను చట్టరీత్యాను హక్కులేదని తెలిపారు

శాసనసభ సమావేశ తేదీని వాయిదా వెయ్యడంద్వారా ప్రస్తుత ప్రభుత్వం కొంతకాలం గడిపేయాలని వాంఛిస్తోందని అన్నారు.

మైనారిటీ పార్టీ ప్రభుత్వాన్ని నిర్విఘ్నాలకు అంటే రాష్ట్రంలో అత్యయికపరిస్థితి ప్రకటించినట్లే కాగలదనికూడా తెలిపారు

హైదరాబాదులో బల్గేరియా నాట్య బృందం

హైదరాబాద్, మార్చి 8

38 గురు సభ్యుల బల్గేరియా నాట్య బృందం సోఫియానుండి నేడిక్కడికి వచ్చింది

నగరంలో నాలుగు రోజులు పర్యటించే ఈ బృందం 10,11 తేదీల్లో ఇక్కడ రెండు ప్రదర్శనలిస్తుంది భారత బల్గేరియా సాంస్కృతిక ఒప్పందం మేరకు వీరిక్కడికి వచ్చారు

ఎర్రవాగు డామ్‌లకు శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి 8

ఆదిలాబాద్‌జిల్లా ఎర్రవాగు [illegible] ఎగువ డామ్‌లకు శంకుస్థాపనలు జరిగాయి

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ లక్ష్మణదాసు, కేంద్ర పబ్లిక్‌వర్క్స్, పౌర సరఫరాల డిప్యూటీమంత్రి శ్రీ జి వెంకటస్వామి గత బుధవారం ఈ శంకుస్థాపనలు చేశారు

తూర్పు పాకిస్తాన్‌నుండి వలసవచ్చిన వారికి పునరావాసం కల్పించే ఇపగాం ప్రాజెక్టులో భాగంగా ఈ డామ్‌లు నిర్మిస్తున్నారు వీటి నిర్మాణం గనుక పూర్తయితే మొదటి పంటలో 120 హెక్టార్లకూ రెండవ పంటలో 400 హెక్టార్లకు నీటి సరఫరా చేస్తాయి వీటికి రు 30 లక్షలు ఖర్చవుతుంది

తూర్పు పాక్ నుండి వలసవచ్చిన 600 కుటుంబాలతో 1965 లో ఇపగాం ప్రాజెక్టు ప్రారంభమయింది ఏళ్లు గడిచే కొద్దీ చాలమంది వలస రాగా ఇప్పుడక్కడి

సహకార సంస్థ ప్రాధాన్యతపై గోష్ఠి

విశాఖపట్నం, మార్చి 8

ప్రాథమికావస్థలోవున్న సహకార సంస్థలపై గ్రామీణ సమాజాన్ని పరివర్తన చెందించవలసిన కర్తవ్యాన్ని మోపడం ఎంతో భారంతో కూడుకున్నదని ఆంధ్ర విశ్వవిద్యాలయ అప్లైడ్ ఎకనామిక్స్, అండ్ కో ఆపరేషన్ హెడ్ ప్రొఫెసర్ జి పార్థసారథి తెలిపారు

"వర్తమాన ఆర్థిక వ్యవస్థలో సహకారసంస్థ" రెండురోజులపాటు ఏర్పాటు చెయ్యబడిన గోష్ఠిలో ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయ అభివృద్ధి సామాజికీకరణ కార్యకలాపాలను వాటిపై వుంచడం తగినటువంటిది కాదనీ, అవాంఛనీయమైనదనీ అన్నారు. చిన్న ఉత్పత్తి యూనిట్లను ప్రభుత్వ కార్పొరేషన్లతో సమన్వయంచేసే సంస్థలుగా అవి పని చెయ్యాలని అన్నారు

టాటా రోవ్ బొంబాయిపయనం

బెంగుళూరు మార్చి 8

బెంగుళూరులో రెండు రోజుల పర్యటన అనంతరం బల్గేరియా ప్రధాని టొడార్ జివ్‌కోవ్ నేడు బొంబాయి వెళ్ళారు.

సినీ నటుడు చంద్రబాబు మృతి

మద్రాసు, మార్చి 8

ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ చంద్రబాబు నేటి ఉదయం ఆయన స్వగృహంలో మరణించారు.

శ్రీచంద్రబాబు వయస్సు 42 సంవత్సరాలు

జనాభా 1335 కుటుంబాలకు చేరుకుంది వీరిలో కొన్ని వ్యవసాయ కుటుంబాలకోసం 10 వేల హెక్టార్ల ప్రాంతం ఉంచారు 2300 హెక్టార్ల అటవీ ప్రాంతం ఇప్పుడు 10 గ్రామాలేర్పరచగా ఈ కుటుంబాలక్కడ నివాసం ఉంటున్నాయి వీరిపై ఇంతవరకూ రెండున్నరకోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరిగిందని పునరావాస కమిషనర్ శ్రీసురేష్ తెలిపారు.

పరాజయంపై పోస్టుమార్టమ్

జనసంఘ్ కార్యవర్గంలో మల్లగుల్లాలు

మరో కొత్త రాజకీయ వ్యూహం కోసం జనసంఘ్ వేట మొదలయింది.

ఉత్తర ప్రదేశ్ ఎన్నికలపై సమీక్ష కోసం పార్టీ కార్యవర్గం 3 4 తేదీల్లో ఢిల్లీలోసమావేశమైంది మొత్తంగాచూస్తే సమావేశంలో వివాదం రెండు విషయాల మీద ఉంది: ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయడం మంచిదేనా; కాంగ్రెసుకు ఏకైక ప్రత్యామ్నాయం మేమే అని వినాదం ఇవ్వడం సరైనదేనా ఈ వ్యూహంపై ఆధారపడి యు పి లో 100 సీట్లు పార్టీ పోటీ చేసింది ఆ ప్రముఖ వ్యూహాన్నే ఇప్పుడు కార్యవర్గంలో ఎత్తిచూపారు పార్టీ పరాజయానికి కారణాలు వెతికేందుకు 3 మంది సభ్యుల కమిటీ ఏర్పరచడానికి ఈ సంవత్సరంగా ప్రాముఖ్యత ఉందని అభిజ్ఞవర్గాల కథనం

బలులేని అసలు మనిషం

అంతకంటే ప్రాముఖ్యం గల దేమంటే యు పి ముఖ్యమంత్రి కావలసిన వ్యక్తి ఎన్నికల ప్రచారం ఇన్‌ఛార్జి అయిన నానాజీ [illegible] నే [illegible] విశేషం పై [illegible] పార్టీ [illegible] ఎవరు [illegible]

1963 సర్వాంతర ఎన్నికల ఓటమి తర్వాత యు పి లో నానాజీ దేశ్‌ముఖ్‌కు ఇదే రెండో పరాజయం [illegible] 1963 లో [illegible] ఆయన చెప్పాడు అప్పుడు 40 సీట్లే వచ్చాయి ఈసారి మాత్రం పరిస్థితి కొంత మెరుగైంది కాని అంటు విషయమేమంటే—ఈ ప్రచారంలో జనసంఘ్ తనకున్నదంతా ఒడ్డేసింది. తన బలను లన్నీ సమీకరించి బలమంతా పణం పెట్టింది ఇంతా చేసిక ఆశలన్నీ బద్ద లయ్యాయి నాయకత్వం కంగుతిన్నది

పెన్నిధి వెంగి

యు పి ఎన్నికల్లో పార్టీకి పెన్నిధిగా నిలిచిన గ్వాలియర్ రాజమాత ఇప్పుడు ఎవరికాలపై అందరి కంటె ఎక్కువగా వేలెత్తి చూపుతున్నారు అసలు మొత్తం జనసంఘ్ ఎందుకని ఓడిపోయింది పరిశీలించాలని రాజమాత ఎన్నికల తర్వాత అంటు న్నాయి

మరోక ఇబ్బంది ఏమంటే జనసంఘ్ [illegible] ఏకాకి స్థితిలో ఉంచుకోవాలి పార్టీలు ఎన్నికల్లో [illegible] పెట్టుకోవాలి సైగాలి కేడి లాంటి ప్రాంతీయ పార్టీలు జనసంఘ్ కోటల్లోకి చొచ్చుకొచ్చాయి పార్టీకి [illegible] ఉన్న పట్టు ప్రాంతాలు [illegible] అయినా [illegible] ఎలాగైనా నాయకత్వం [illegible] ప్రశ్నార్థకంగా [illegible]

ఎన్నైనా ఇప్పటి వరకు కొన [illegible] తీవ్రమైన [illegible] తనారు పార్టీ [illegible] ఎలాగ అని సూచించడానికి ఏమీలేదు (బి పి ఎ)

విశాలాంధ్ర

1974 మార్చి 9 శనివారం

డిగోగార్షియా స్థావరం

అమెరికా అధికారులు ఎన్ని ఎత్తులేసి ప్రకటనలు చేస్తున్నా హిందూ మహాసముద్రం తమ "స్వంత సరస్సు"గ భావిస్తున్నట్లున్నది. నాల్గురోజుల క్రితం భారతదేశంలో అమెరికా రాయబారి మోయినిహాన్ దౌత్య సంబంధమైన ప్రత్యేక సౌకర్యాలను ఉపయోగించుకొని చేసిన కృతక వ్యాఖ్యానాలు, ప్రదర్శించిన అహంకార ధోరణిపై పార్లమెంటు సభ్యులు, విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ తీవ్ర అభ్యంతరాలు తెలిపారు.

ఇప్పుడు వాషింగ్టన్ నుండి వస్తున్న అధికార వార్తలు పెంటగన్ వ్యూహం ఎంతటి ప్రమాదకరమైనదో, ఎట్టి విద్రోహకరమైనదో స్పష్టం చేస్తున్నాయి. డిగోగార్షియాలో కేవలం "రవాణా సౌకర్యాలు" మాత్రమే నిర్మిస్తున్నామనే వాదనపచ్చి అబద్ధం. అధునాతన యుద్ధనౌకలు, విమానాలకు కావలసిన లంగరు సౌకర్యాలు, పెట్రోలు నిల్వలతోపాటు అమెరికా సైనిక దళాలను పెంచటం, మారణాయుధాల నిల్వలు కేంద్రాలను నిర్మించటం అమెరికా ఉద్దేశ్యం.

హిందూ మహాసముద్రంలో యిట్టిసైనిక స్థావరాలనిర్మాణం, యుద్ధదుష్కృత్యాలకు ఆలవాలంగా మారగలదని అందుచేత శాంతి, సహకార మండలంగా హిందూ మహాసముద్రాన్ని ప్రకటించాలని ఐరాస గతంలో తీర్మానించింది. ఈ ప్రాంతంలో సైనిక సన్నాహాలు విస్తృతంచేయటం ఆందోళనకరమైనదని ఇండొనేషియా, మెడగాస్కర్ ప్రభుత్వాలు ప్రకటించగా, బంగ్లాదేశ్, శ్రీలంక, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలేషియా, థాయ్‌లాండ్ ప్రభుత్వాలు పెంటగన్ ప్రమాదకర సైనిక చర్యలను ఖండించాయి.

నేడుమారుతున్న ప్రపంచంలో హిందూమహాసముద్ర దరిక దేశాలకు ఉన్న ప్రాధాన్యతదృష్ట్యా అమెరికా సామ్రాజ్యవాదం డిగోగార్షియా దీవిలో పెద్దఎత్తున సైనిక స్థావర నిర్మాణానికి పూనుకొన్న విషయం రహస్యమేమీకాదు. యూరప్ ముఖ్యంగా అమెరికానుండి ఆసియా, ఆస్ట్రేలియాలకు వాణిజ్యమార్గాన్ని యీ ప్రాంతం కలుపుతుంది. రబ్బరు, టీ, ముడితగరం నిల్వలు అపారంగాఉన్నాయి. ప్రపంచ ముడిచమురు నిల్వలో సగానికిపైగా నిల్వలుయిక్కడే ఉన్నవి. కనుకనే అమెరికా అధికారిసెమోర్ వీస్ తమప్రాధాన్యంలో డిగోగార్షియాలో సైనికస్థావరం నెలకొల్పడంలో పశ్చిమ ఆసియా నూనె విషయమై "జాగ్రత్త" తీసుకోవటం ఒక ప్రధాన అంశంమని పేర్కొన్నాడు. మూడు నెలల క్రితం అమెరికా అధికారి ఒకరు అవసరమయితే నూనెఉత్పత్తి దేశాలపై బలప్రయోగానికి పూనుకోవలసి వస్తుందని చేసిన హెచ్చరిక ఈ సందర్భంలో గమనార్హం. "కొన్ని దేశాలలో అస్థిరత్వం" నెలకొన్నదృష్ట్యాకూడ ఇది అవసరమని సెమోర్ కుండబద్దలు గొట్టినట్లు చెప్పటాన్నిబట్టి బంగ్లాదేశ్ పోరాటం సందర్భంగా, అరబ్ దేశాలు నూనె ఎగుమతి నిషేధం సందర్భంగా అమెరికాచేసిన నౌకాదళ బలప్రదర్శనల లాంటివితోపాటు, ఆయా దేశాల *అంతర్గత వ్యవహారాలలో* ప్రత్యక్ష జోక్యానికి, అవసరమయితే దురాక్రమణకు అమెరికా సామ్రాజ్యవాదం సన్నాహాలు కావిస్తున్నదనేది స్పష్టం.

అమెరికా దురాక్రమణ వ్యూహంలో భాగమయిన డిగోగార్షియా సైనిక స్థావర నిర్మాణానికి ఇరాన్, పాకిస్తాన్, సింగపూర్ ప్రభుత్వాలు మద్దతు ప్రకటించాయని వస్తున్న వార్తలు నిస్సందేహంగా ఆందోళనకరమే ఐనా ఆశ్చర్యకరమైనది కాదు. అమెరికానుండి వందల కోట్లకొలది ఆయుధాలను పెద్దఎత్తున ఇరాన్ దిగుమతిచేసుకోనారంభించగా, అమెరికాతో పాకిస్తాన్‌కుగల "మిత్రత్వం" యీనాటిదికాదు. కాని సోషలిస్టు దేశమని చెప్పుకుంటూ సామ్రాజ్యవాద వ్యతిరేక మొనగాడునని పదేపదే ప్రకటించుకునే చైనా అమెరికా అధికారుల ప్రకటనలబట్టి డిగోగార్షియాలో అమెరికా సైనిక స్థావరానికి తోడ్పాటు ప్రకటించడం ఘోరం. పశ్చిమ యూరప్ నాటో సైన్యాన్ని సమర్థించటం, ఇరాన్‌లో అమెరికా సహాయంతో నిర్మించుతున్న స్థావరాలకు అనుకూలతను వ్యక్తం చేయటం, ఇప్పుడు హిందూమహాసముద్రంలో అమెరికా సైనిక స్థావరాలకు మద్దతు చైనా నాయకత్వ అవకాశవిధానాలకు, అమెరికాతో పెంచుకుంటున్న ప్రమాదకర సఖ్యతకు నిదర్శనాలు.

అమెరికా, ఇరాన్, పాకిస్తాన్, చైనాలమధ్య యీపొందుతున్న సఖ్యత ఆసియాదేశాలలో ఉద్రిక్తత పెంచటానికి, వర్ధమాన దేశాలపై అమెరికా సామ్రాజ్యవాదంజోక్యానికి, దురాక్రమణకు తోడ్పడుతుంది. శాంతికాముక శక్తులు, సామ్రాజ్యవాదవ్యతిరేక శక్తులు యావన్మందీ యీ ప్రమాదాన్ని నివారించేందుకు ఉద్యమించడం తక్షణకర్తవ్యం.

లారీ ప్రమాదంలో ఇద్దరి మృతి

కరీంనగర్ పట్టణంలో

హైదరాబాద్ మార్చి 7

కరీంనగర్ పట్టణంలో గత మంగళవారం ఇద్దరు స్కూలు పిల్లలు లారీ క్రింద పడి చనిపోయారు.

వీరు ఇద్దరు స్కూలు నుండి సైకిలుపై ఇంటికి తిరిగి వస్తుండగా వారిపైగా లారీ పోవటంతో అక్కడికక్కడే చనిపోయారు.

వీరిలో రాజేంద్రప్రసాద్ ఆరవతరగతి, బి. మల్లారెడ్డి పదవతరగతి చదువుతున్నారు.

నిర్లక్ష్యంగా, వేగంగా లారీనడుపుతున్నందుకు లారీ డ్రైవరును పోలీసులు అరెస్టు చేశారు.

నౌకా సౌకర్యాలను సోవియట్ కోరలేదు

స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7

"నౌకా స్థావర సౌకర్యాలను సోవియట్ యూనియన్ కోరలేదు. భారతదేశం ఎటువంటి సౌకర్యాలను కల్పించలేదు" అని నేడు లోకసభలో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ పి కె దేవ్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

సోవియట్ యూనియన్‌కు నౌకా స్థావర సౌకర్యాలను కల్పించటం జరిగిందనే పశ్చిమదేశాల వార్తలు నిరాధారమైనవని అంటూ ప్రభుత్వ ప్రకటిత విధానం ప్రకారం విదేశాలకు నౌకా స్థావర సౌకర్యాలు కల్పించే ప్రశ్న తలెత్తదన్నారు.

ఒకేరాత్రిరు.10వేల "కాటన్‌మార్కెట్టు" వసూళ్లు స్వాధీనం

విజయవాడలో 5 గురు ప్రముఖ వ్యక్తుల అరెస్టు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ మార్చి 8

విజయవాడలో వివిధ ప్రాంతాలలో 14 అర్ధరాత్రి పోలీసులు జరిపిన దాడులలో కాటన్ మార్కెట్ జూదం నిర్వహిస్తున్న 5 గురు ప్రముఖ వ్యక్తులను అరెస్టుచేసి వారివద్ద రు 10 వేలు స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఐదుగురు వ్యక్తులతోపాటు వారివద్ద పనిచేస్తున్న [illegible] దాదాపు 43 మందిని అరెస్టుచేశారు. వారి నుండి చీటీలు స్వాధీనం చేసుకున్నారు. వారి నుండి స్వాధీనం చేసుకున్న సొమ్ము రు 10 వేల పైగా [illegible].

అరెస్టు చేయబడిన ఐదుగురు ప్రముఖ వ్యక్తులు మేకల ఆంజనేయులు, బి రంగారావు, టి సత్యనారాయణ, బాలయ్య, వి హెచ్ రామానుజరావు, తంగెల రామారావు.

ఈరోజు ఉదయం పత్రికా గోష్ఠిలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ హెచ్ జె దొర యీ విషయం తెలియజేశారు.

ఈ జూదానికి ఎక్కువగా పేదవాళ్ళు గురవుతున్నారని గ్రామీణ ప్రాంతాల నుండి [illegible] కూడా వస్తుంటారని ఇది జరుగుతున్నదని ఆయన తెలిపారు.

[illegible] మొత్తంగా యీ [illegible] మీద దర్యాప్తు [illegible] ప్రయత్నిస్తున్నామని ఎస్ పి చెప్పారు.

ఈ జూదం నిర్వహణపై టౌన్ పోలీసు [illegible] ఎన్నుకొన్న పరిశీలనబట్టి రాత్రి 8 10 గంటలకు ఓపెనింగ్ నంబర్ ప్రకటించిన పిమ్మట దాడిచేయటం జరిగిందని, తర్వాత మార్కెట్ కార్యక్రమం ప్రకారం 12.10 గంటలకు క్లోజింగ్ నంబరు ప్రకటించలేదని ఉత్తర జిల్లాల్లోని బుక్కీలు సంస్థ స్థానికంగా [illegible] ఒక నంబరు ప్రకటించినట్లు తెలుస్తున్నదని ఎస్ పి పేర్కొన్నారు. ఈ కాటన్ మార్కెట్ యజమానులు కేవలం యిందు కోసమే అక్కడక్కడా కేంద్రాలను పెట్టి ఏజంట్లను, కర్మచారులను నియమించి నిర్వహిస్తున్నారని సంబంధిత ప్రకటించగానే తెలివిగా అందరిలోని అన్ని పట్టణాలు ఆయన తెలుస్తున్నాయని జాము జరిపిన సమగ్ర పరిశీలన బట్టి తెలుస్తున్నదని వివరించారు.

కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హెచ్. జె దొర, డి ఎస్ పి శ్రీ ఎ ఆర్, మూర్తితో పాటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, పి వీరభద్రరావు, ఎస్ రామమూర్తి, పి వెంకటేశ్వర్లు, కె రామమూర్తి, దక్షిణామూర్తి (ఆర్ ఐ) మరి కొంతమంది ఎస్ ఐ లు ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా యిలాంటి అవినీతి వద్ధతిలో సాగుతున్న యీ జూదానికి డబ్బు వినియోగించకుండా జాగ్రత్తగా వుండాలని ఎస్ పి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నూనె ఉత్పత్తి దేశాలకు ఈజిప్టు విజ్ఞప్తి

కైరో మార్చి 7

అమెరికాకు నూనె సరఫరాపై విధించిన నిషేధాన్ని తొలగించటానికి అరబ్ నూనెఉత్పత్తి దేశాల మంత్రుల సమావేశం జరపాలని ఈజిప్టు కోరినట్లు అధికార వర్గాలు నేడిక్కడ తెలియజేశాయి.

నిషేధాన్ని తొలగించటానికి కువాయిట్ సిద్ధంగావుందని కువాయిట్‌లో అధికారులు తెలిపారు.

నూనె ఉత్పత్తి దేశాల సమావేశాన్ని లిబియాలోని ట్రిపోలీలో ఏర్పాటుచేయాలని కొందరు నిర్ణయించారు. అయితే ట్రిపోలీలో వివిధ దేశాల ప్రతినిధులకు వసతిసౌకర్యాలు పరిమితంగావున్నందున సమావేశస్థలాన్ని కైరోకు మార్చాలని ఈజిప్టు అధికారులు తెలిపారు. అయితే నిషేధాన్ని తొలగించటానికి లిబియా తీవ్రంగా వ్యతిరేకించటమే యీ మార్పుకు కారణమని భావిస్తున్నారు.

భారత్, పశ్చిమజర్మనీ సహకార ఒప్పందం

శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించి

న్యూఢిల్లీ, మార్చి 7

భారత్, పశ్చిమ జర్మనీలమధ్య శాస్త్ర సాంకేతిక రంగాల్లో సహకారానికి సంబంధించిన ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

ఉభయదేశాలమధ్య సమాచారం, సాంకేతిక నిపుణుల, శాస్త్రవేత్తల మార్పిడి, సంయుక్త పరిశోధన, ప్రాజెక్టుల నిర్వహణకు అవకాశం కలుగుతుంది.

ఈ ఒప్పందంపై భారత శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన డా॥ రామచంద్రన్, పశ్చిమ జర్మనీ రాయబారి డా॥ గుంథేర్ డైహెల్ సంతకాలు చేశారు.

భూగర్భశాస్త్రం, సాంద్రాత్మక పరిశోధన, వైద్యశాస్త్రం, [illegible] బొగ్గును ఇంధనంగా ఉపయోగించడం, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్ తదితర శాస్త్ర సాంకేతిక రంగాలలో రెండు దేశాల మధ్య సహకారానికి ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది.

సురేంద్రనగర్, మార్చి 5

కెటిన్ పేస్టు టాబ్లెట్ ప్రవేశించిన ఇద్దరు రైల్వే ఉద్యోగులు [illegible] ఫలితంగా మరణించారు.

చాగల్లు పంచదార ఫ్యాక్టరీనుండి 16వేలబస్తాలుబ్లాకుమార్కెట్టుకురవాణా

రు. 50 లక్షల కేసు మాఫీకి ప్రయత్నం

కొవ్వూరు మార్చి 7

పశ్చిమ గోదావరి జిల్లా చాగల్లు పంచదార ఫ్యాక్టరీనుండి [illegible] 1973-74 సీజన్‌లో 19,000 బస్తాల [illegible] (16 000)బస్తాల పంచదారను డీలర్లకు అందచేయకుండా ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు అతి రహస్యంగా బ్లాకు మార్కెట్టుకు తరలించి దాదాపు 50 లక్షల రూపాయల అక్రమార్జనను (పరిశ్రమల శాఖ) మంత్రి శ్రీ జి ఆర్ గజేప్ ప్రభుత్వ అధికారులకు సమర్పించిన మెమోరాండంలో కొవ్వూరుకు చెందిన (ఎ) వి ఎస్సయ్య వివరించారు.

ఈ పంచదారను డీలర్లకు అందచేసినట్లు ఫ్యాక్టరీ అకౌంట్లు తప్పుడు లెక్కలు తయారుచేయటం ద్వారా ఎక్సైజు డ్యూటీలో కూడా రాయితీ పొందారు. లెవీ పంచదారకు ఎక్సైజు డ్యూటీ క్వింటాలుకు రు 48 కాగా ఆహారంగ బ్లాకులో అమ్మిన పంచదారకు క్వింటాలు రు 80 చెల్లించవలసి వుంటుంది.

అప్పుడు లెవీ పంచదార ధర రు 195 దానిని బ్లాక్‌మార్కెట్టుకు తరలించిన తర్వాత క్వింటాలుకు రు 300 నుండి రు 380 వరకు గడించి అకౌంటులో మాత్రం రు 191 ధరను నమోదుచేశారు.

ఈ విధంగా ఫ్యాక్టరీ మేనేజిమెంటు డీలర్లనూ, ప్రభుత్వాన్నీ మోసగించి రైతులను వివిధ ప్రాంతాలలో పంచదార పొందవలసిన ప్రజానీకాన్నీ మోసం చేసిందని మెమోరాండంలో పేర్కొనటం జరిగింది.

ఏలూరులోని సెంట్రల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కలెక్టరు పశ్చిమబెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలోని డీలర్లనుండి సర్టిఫికెట్లు పొందారు. సెంట్రల్ ఎక్సైజు డ్యూటీ ప్రకారం తక్కువచేసి చెల్లించిన దానికి అపరాధం విధించటానికి షోకాజ్ నోటీసు మేనేజిమెంటుకు యిచ్చి వున్నారు.

ఇంత జరిగినప్పటికీ నిజాలు వున్నా, గుంటూరులోని ఎక్సైజ్‌శాఖ కలెక్టరు మాత్రం తగినచర్యలు తీసుకోకుండా తట పటాయిస్తున్నట్లు తెలుస్తోంది.

కంపెనీ లా బోర్డుకు, ఐన్‌కమ్‌టాక్స్ డిప్యూటీ రెవెన్యూ శాఖ సమాచారం యిచ్చినప్పటికీ యిప్పటి వరకు ఎటువంటి చర్యా తీసుకోలేదు. ఉన్నత స్థాయిలోని కొందరు పెద్దలు మేనేజిమెంటుపై ఈ కేసు విచారణ జరగకుండా అడ్డుపడుతున్నట్లు తెలుస్తున్నది.

సమ్మెలు జరిపినా తమపై అధికారులు చర్యలు తీసుకోరనే ధైర్యంతో యీ కేసును మాఫీ చేయటానికి మేనేజిమెంటు కొంతమంది అధికారులు ఎర్రపెట్టారని ఆయన తెలిపారు.

పంచదార ఫ్యాక్టరీకి వచ్చే లాభాలను 40 60 నిష్పత్తిలో చెరకు ఉత్పత్తిదారులు, యాజమాన్యం పంచుకోవాలని [illegible] ఒప్పందంలో వుంది. కాని పంచదారను బ్లాక్ మార్కెట్టులో అమ్మి అకౌంటులో లెవీ పంచదారక్రింద అమ్మినట్లు నమోదు చేయటంవల్ల లాభాలలో చెరకు ఉత్పత్తిదారులవాటా తగ్గిపోతుంది.

పంచదార కేటాయింపు నిమిత్తం డీలర్ల నుండి అడ్వాన్సులు తీసుకొని బ్యాంకుల్లో డిపాజిట్ చేయకుండానే అడ్వాన్సు డిమాండ్లను చూపి రాయితీల ప్రకారం ఎక్సైజు డ్యూటీ చెల్లించి ఎక్సైజు గేటు పాసులద్వారా విడుదలైనట్లు రైల్వే స్టేషన్ వద్దగల ఆయా గిడ్డంగులకు పంచదార తరలించి అక్కడి నుండి బ్లాకు మార్కెట్టుకు తరలించటం జరిగింది.

వ్యాగన్లు దొరకలేదనే నెపంతో డీలర్లు చెల్లించిన అడ్వాన్సు తిరిగి వారికి యిచ్చి డీలర్ల నుండి పంచదారకుగాను మొత్తం డబ్బు ముట్టినట్లు దొంగ రశీదులు సృష్టించి అకౌంటులో జమకట్టడం జరిగిందని మెమోరాండంలో వివరించారు.

కాంగ్రెసువాదుల బహిష్కరణ

యువజన కాంగ్రెస్ వైఖరి

తిరువనంతపురం మార్చి 6

గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీచిమన్‌భాయ్ పటేల్ వంటి అనేకమంది కాంగ్రెసువాదులను బహిష్కరించాలని యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్ దాసుమున్షీ నేడిక్కడ అన్నారు.

బహిష్కరింపబడవలసిన అనేకమంది కాంగ్రెస్ వాదులు యింకా పార్టీలో వున్నారని పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన చెప్పారు. శ్రీ పటేల్‌పై అధిష్టానవర్గం తీసుకున్న చర్యను యువజన కాంగ్రెసు ఆమోదిస్తున్నదని తెలియజేస్తూ, యీ చర్యనే మూడు నాలుగు నెలలముందు తీసుకున్నట్లయితే గుజరాత్‌లో ప్రస్తుత పరిస్థితి వచ్చి ఉండేదికాదన్నారు.

శ్రీ పటేల్‌పై తీసుకున్న చర్యమాదిరిగానే చర్య తీసుకోవలసివున్న వివిధ రాష్ట్రాల కాంగ్రెసు [illegible] పేర్లను యువజన కాంగ్రెస్ రూపొందించిందన్నారు. వారి పేర్లను ప్రకటించేందుకు ఆయన నిరాకరించారు.

ఇటీవల పుదుచ్చేరి ఎన్నికల్లో ఇందిరా గాంధీ కాంగ్రెస్ ఓటమికి సంస్థా కాంగ్రెసు, ఎడిఎంకెల పొత్తును యువజన కాంగ్రెసు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు.

మరో 50 బ్లాకులలో పౌష్టికాహార పథకం

హైదరాబాదు మార్చి 6

ఈ సంవత్సరం ప్రవాసంలో గర్భిణీ స్త్రీలకూ చిన్న చిన్న పిల్లలకూ పుష్టికరమైన ఆహారాన్ని పంపిణీచేసే పథకాన్ని మరో 50 బ్లాకులకు విస్తరింపచేయనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ ఎం వి రాజగోపాల్ నేడిక్కడ చెప్పారు. ఇప్పటికే 70 సమితుల్లో యీ పథకం అమల్లో వున్నదన్నారు.

ఈ పథకం నిమిత్తం ప్రతి సంవత్సరం ప్రతి సమితికి రాష్ట్రప్రభుత్వం రు 60వేలు, కేంద్రం రు 30 వేలు ఇస్తుందన్నారు.

భూసార పరిశీలన

ఆదిలాబాద్‌జిల్లా చెన్నూరు, ఉట్నూరు సమితులలో

హైదరాబాద్ మార్చి 6

ఆదిలాబాద్‌జిల్లా చెన్నూరు, ఉట్నూరు సమితులలో గతనెల ఫిబ్రవరి 21 వ తేదీ నుండి 28 వ తేదీవరకు ప్రత్యేక భూసార పరిశీలన కార్యక్రమం ఏర్పాటుచెయ్యబడింది.

వ్యవసాయశాఖ సంచార భూసార పరిశీలన లేబొరేటరీ పై రెండు సమితులలోను 47 గ్రామాల నుండి తెచ్చిన 390 రకాల మట్టిని పరిశీలించింది. మట్టిని పరిశీలించిన తర్వాత ఆ లేబొరేటరీ ఆ యా ప్రాంతాల భూములలో పత్తివంటి వాణిజ్య పంటలకు జొన్న గోధుమ వరివంటి ఆహార పంటలకు వెయ్యవలసిన ఎరువుల వివరాలను రైతులకు తెలిపారు.

మారిషస్‌కు యం. జి. ఆర్.

మద్రాసు, మార్చి 7

మారిషస్ రిపబ్లిక్ దినోత్సవాల్లో పాల్గొనటానికి మారిషస్ వెళ్ళేందుకుగాను అన్నా డి ఎం కె ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం జి రామచంద్రన్ నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మారిషస్ ప్రధాని ఆహ్వానంపై ఆయన మారిషస్ వెళుతున్నారు.

మారిషస్‌లో మూడు రోజులు ఉన్న తర్వాత, ఆయన సింగపూర్ వస్తారు.

మద్రాసు విమానాశ్రయంలో ఎం జి ఆర్ కు వీడ్కోలు ఇచ్చిన వారిలో పాండిచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ రామస్వామి కూడా ఉన్నారు.

గోధుమల సేకరణ ధర రు. 95 లు

న్యూఢిల్లీ, మార్చి 7

దేశవాళీ తెల్ల గోధుమలకు మెక్సికన్ గోధుమలకు క్వింటాలుకు రు 95 లు సేకరణ ధరను నిర్ణయించాలని వ్యవసాయ ధరల నిర్ణయ కమిషన్ సిఫారసు చేసింది. 1974 సంవత్సరానికి ఈ ధర వర్తిస్తుంది.

ప్రస్తుతం ఉన్న ఆహార ధాన్యాల మండలాల విధానాన్ని కూడా కొనసాగించాలని కమిషన్ సూచించింది. మిగులు ఉన్న రాష్ట్రాలు ప్రభుత్వానికి క్రమశిక్షణతో అందచేసే విధానాన్ని అమలుచేయాలని కమిషన్ అభిప్రాయపడింది.

మిశ్రమ గోధుమలకు రు. 90 లు, మంచి రకం గోధుమలకు రు. 100 లు నిర్ణయించాలని కమిషన్ సిఫారసు చేసింది.

చర్చల్లో ప్రతిష్టంభన అధిగమింపు

కరణ్ సింగ్, జూనియర్ డాక్టర్ల చే

న్యూఢిల్లీ, మార్చి 7

కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి జూనియర్ డాక్టర్ల ఫెడరేషన్ 16 గంటలపాటు జరిపిన చర్చల్లో ఏర్పడిన ప్రతిష్టంభన నుంచి బయటపడ్డారని భావించబడుతోంది.

ప్రధానమైన విభాగాలకు పరిష్కారమైనా పూర్తి ఒప్పందానికి ఇంకా రాలేదని తెలుస్తోంది.

శ్రీ కరణ్‌సింగ్ నేతృత్వంలో జమ్మూకు వెళ్ళవలసివున్నందున చర్చలు సోమవారం వాయిదా వేశారు.

సాంస్కృతిక రంగంలో ఆఫ్ఘనిస్థాన్‌తో సహకారం

న్యూఢిల్లీ, మార్చి 7

ఆఫ్ఘనిస్తాన్‌లో వివిధ సాంస్కృతిక పథకాల్లో సహకారం అందించడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తంచేసింది.

కాబూల్‌లో నేషనల్ మ్యూజియం గ్యాలరీల ఏర్పాటు చేయడానికి భారత నిపుణులు ఆయా దేశానికి సహాయపడుతున్నారు.

జాతీయ పత్ర భాండాగారాల స్థాపనలో సాయం చేయడానికి కూడా ఒక నిపుణుడు త్వరలో కాబూలుకు వెడతాడు.

ఇక్కడికి వచ్చిన ఆఫ్ఘనిస్థాన్ సాంస్కృతిక సమాచార శాఖామంత్రి అబ్దుల్ రహీమ్ నవీన్‌కూ భారత విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్‌కూ మధ్య జరిగిన చర్చల్లో పై నిర్ణయాలు గైకొనబడ్డాయి.

గుంటూరులో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర ప్రచురణాలయంవారిచే

గుంటూరు మార్చి 8

సాహిత్య సాంకేతిక, వైజ్ఞానికరంగాల్లో సోవియట్ ప్రపంచానికి అమూల్య సేవ చేస్తూ అగ్రగామిగా నిలిచిందని నిన్న యిక్కడ విశాలాంధ్ర ప్రచురణాలయంవారు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన సందర్భాన జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ ఏ జి సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీ కె పి యస్ శాస్త్రి అన్నారు.

పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తూ గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎల్ సూర్యనారాయణ ప్రసంగిస్తూ సోవియట్ ప్రచురణలు విద్యార్థులకు విద్యాధికులకు కూడా మార్గదర్శకంగా వుంటున్నాయని తెలిపారు.

సోవియట్ పుస్తకాలు స్వల్ప ధరకు ప్రజలకు అందుబాటులో వున్నాయని యీ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోగలరనే ఆశాభావం వ్యక్తంచేశారు.

అరండల్ పేట 7వ లైనులో ప్రారంభించబడిన యీ ప్రదర్శన వారం రోజులపాటు నిర్వహించబడుతుంది.

ప్రారంభాన శ్రీ వెలువోలు కృష్ణమూర్తి సభికులకు స్వాగతంచెప్పగా శ్రీ ఏ గోపాలకృష్ణ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

దక్షిణ భారతంలో చక్కెర పరిశ్రమ విస్తరణ ఆవశ్యకత

శ్రీ మహాలింగం విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 8

దక్షిణ భారతంలో ప్రత్యేకించి ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడులలో చక్కెర పరిశ్రమను విస్తృతపరచవలసిన అవసరం కలదని సౌత్ ఇండియన్ షుగర్ మిల్స్ అసోసియేషన్ తమిళనాడుశాఖ చైర్మన్ శ్రీ ఎన్. మహాలింగం నేడు చెప్పారు.

ఆధునిక మిల్లింగువద్ధతులపై మహాలింగం రెండురోజులపాటు జరిగే గోష్ఠిని ప్రారంభించారు.

చక్కెర పరిశ్రమలో దుస్థితి ఏర్పడడానికి ప్రభుత్వ ధరల విధానం కారణమనీ, పరిశ్రమను మెరుగుపరచేందుకై ప్రభుత్వం తగుచర్యలు తీసుకోకపోతే, పరిశ్రమ భవిష్యత్తు అంధకారంగా వుంటుందనీ తెలిపారు.

చక్కెర పరిశ్రమను జాతీయకరణ చేయరాదని అన్నారు.

ఈ ప్రాంతంలో చెరకు ఉత్పత్తిదారుల ఆహార పంటల అభివృద్ధి పరచేందుకు 1948 లోనే పథకాలు [illegible] ఆయా రాష్ట్రప్రభుత్వం [illegible] రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని చెప్పారు.

చక్కెర మిల్లులలో చక్కెర ఉత్పత్తికి సంబంధించి సైద్ధాంతికంగా గత 10సంవత్సరాలుగా అభివృద్ధి ఎదుర్కొంటున్నందుకు సాంకేతిక నిపుణులకు శ్రీ మహాలింగం అభినందనలు తెలిపారు. ఉత్పత్తిని హెచ్చించి, ధరలు తగ్గేందుకు [illegible] వరకు పోకగా అలించేందుకు తోడ్పడవలసినదిగా సాంకేతిక నిపుణులకు విజ్ఞప్తి చేశారు.

మరో ముగ్గురు శాసన సభ్యుల రాజీనామా

గుజరాత్‌లో

అహ్మదాబాద్ మార్చి 7

గుజరాత్ శాసనసభకు చెందిన మరో ముగ్గురు సభ్యులు రాజీనామా చేశారు.

168సభ్యులుగల శాసనసభలో ఇప్పటి వరకు ఆమోదించబడిన రాజీనామాలు పార్టీ వారీగా యీ క్రిందివిధంగావున్నాయి:

కాంగ్రెస్ 40 సంస్థా కాంగ్రెస్ 16, జనసంఘ్ 4, కమ్యూనిస్టు 1 ఇండిపెండెంట్లు 7

నేడు రాజీనామాచేసిన ముగ్గురు సభ్యులు ఇండిపెండెంటు సభ్యులు శ్రీ ఖాన్‌జీభాయ్, ప్రేమ్‌జీభాయ్ పటేల్, శ్రీ పోడీభాయి రోడా కాంగ్రెస్ సభ్యులు శ్రీ గోవిందభాయి పటేల్ స్వీకర్ నేరుగా రాజీనామాలను అంద చేయకపోవడంవలన చాలా మందిరాజీనామాలను ఆయన ఆమోదించలేదు.

వెంగళరావు సంతాపం

హైదరాబాద్ మార్చి 7

అఖిల భారత వ్యవసాయకార్మిక [illegible] సీనియర్ నాయకులు శ్రీ కృష్ణమాచారి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు తన సంతాప ప్రకటనలో తెలిపారు.

శ్రీ కృష్ణమాచారి స్మృతికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ పిడతల రంగారెడ్డి విచారాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రపతి సంతాపం

దేశం క్లిష్టదశలో ఉన్న సమయంలో శ్రీ కృష్ణమాచారి మృతి తీరని నష్టమని శ్రీ వి వి గిరి తన సంతాప ప్రకటనలో తెలిపారు.

సెరామిక్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె కొనసాగింపు

తెనాలి మార్చి [illegible]

గూడూరు సెరామిక్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె నేడు మూడోరోజు కొనసాగుతున్నది.

సెరామిక్ ఫ్యాక్టరీ మేనేజర్ సూపర్ వైజర్లు నిన్న తమ ఛాంబర్లు విడిచి ఒక బస్తీని [illegible] చేయటానికి ప్రయత్నించారు. అయితే భారమైన ఆ పనిని వారు చేయలేకపోయారు.

మేనేజిమెంటు పన్నిన వలలో పడవద్దని కార్మికులు వారిని కోరడం జరిగింది.

బ్రిటిష్ పరిశ్రమలలో తిరిగి పూర్తికాలంపని

లండన్, మార్చి 7

బ్రిటన్‌లో జరిగిన బొగ్గుగని కార్మికుల సమ్మె కారణంగా వారానికి మూడు రోజులు మాత్రమే పనిచేసిన పరిశ్రమలు సమ్మె పరిష్కారం అయిన దృష్ట్యా వారం అంతా పూర్తిగా పనిచెయ్యవలసిందిగా కొత్త లేబరు ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసింది.

66 రోజులపాటు రోజుకు సగంమాత్రమే పనిచేసిన ఫ్యాక్టరీలు రేపు అర్ధరాత్రినుండి వారంలో మామూలుగాచేసే పనిని తిరిగి ప్రారంభించవలసిందిగా ఆదేశిస్తూ విద్యుత్ శాఖ మంత్రి ఎరిక్ వార్లీ ఒక డిక్రీ జారీ చేశారు. ఎడ్వర్డ్ హీత్ కన్సర్వేటివ్ ప్రభుత్వ పతనానికి తోడ్పడిన తీవ్రమైన పారిశ్రామిక సంక్షోభం యీ డిక్రీతో అంతమవుతుంది.

విద్యుచ్ఛక్తి కేంద్రాలకు ప్రభుత్వ ఉక్కు ఫ్యాక్టరీలకు నేటినుండి గనులనుండి నౌకలు బొగ్గు చేరవేయడం ప్రారంభమైంది. వివిధ పరిశ్రమలు ముడిపదార్ధాలకు దానిపైన ఆధారపడివున్నాయి. బొగ్గుగనులలో పనిచేసే కార్మికులు సుమారు 280 వేల మంది [illegible] రోజులపాటు దేశవ్యాప్తంగా సమ్మెజరిపిన సందర్భ [illegible] తిరిగి తొలిసారిగా ప్రారంభించ బడింది.

పరిశ్రమలలో తిరిగిపూర్తిఉత్పత్తి కొనసాగింప బడుతుందనీ త్వరిత గతిని పరిశ్రమలలో మామూలు ఉత్పత్తిచేసేందుకువీలుగా ప్రజలు తమయొక్క విద్యుచ్ఛక్తి వినియోగాన్ని తగ్గించుకోవాలనీ వార్లీ విజ్ఞప్తిచేశారు.

బీహార్ ముఖ్యమంత్రి పాట్నా రాక

పాట్నా, మార్చి 8

నాలుగురోజులపాటు కేంద్ర నాయకులతో ఢిల్లీలో చర్చలు జరిపినఅనంతరం బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడు పాట్నా తిరిగి వచ్చారు.

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఆయన కేంద్ర నాయకులతో చర్చించారు.

రైల్వేల్లో క్యాజువల్ లేబర్ రద్దుకై డిమాండ్

లోకసభలో అన్ని పక్షాల సభ్యులచే

న్యూఢిల్లీ, మార్చి 7

రైల్వేలలో క్యాజువల్ లేబర్ విధానాన్ని రద్దుచేయాలని నేటి లోకసభలో అన్ని పక్షాల సభ్యులు డిమాండ్‌చేశారు.

ఈ విషయంలో శ్రీ హుకుంచంద్ కచ్వాయ్ తీసుకు వచ్చిన బిల్లుపై జరిగిన చర్చలో పై డిమాండ్ చేశారు.

క్యాజువల్ లేబరును సర్వసాంతం చేయడం విషయం [illegible] చెందిందిమొదటు పరిహారంతోపాటు అనేక సౌకర్యాలు కలిగించనున్నామని రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ షఫీఖురేషి సమాధానమిచ్చారు.

దేశం మొత్తం మీద రైల్వేలలో 3 71 000 మంది క్యాజువల్ లేబరు ఉన్నారని, వీరిని పర్మనెంటు చేసినట్లయితే రు 0 కోట్లు అదనంగా వ్యయమవుతుందని ఆయన చెప్పారు.

క్యాజువల్ లేబరును తాత్కాలిక, పీస్ వర్క్ పనికి మాత్రమే వినియోగించడం జరుగుతున్నది. క్యాజువల్ లేబరుకు ఖాళీలు వచ్చినపుడు 4 వ తరగతి ఉద్యోగాలలో పెట్టుకోవడం జరుగుతున్నది. ఇప్పటికి అలా 70 వేల మందికి 4 వ తరగతి ఉద్యోగాలివ్వడం జరిగిందనియాయనతెలిపారు.

క్యాజువల్ లేబరుకు సంబంధించి మియాభాయ్ ట్రిబ్యునల్ సిఫార్సులలో అత్యధిక భాగాన్ని ఆమోదించడం జరిగిందని ఆయన అన్నారు.

క్యాజువల్ లేబరుకు మంచినీటిసౌకర్యం వీడ కలిగించాల్సిన బాధ్యత కంట్రాక్టర్లపైన ఉన్నదని, అది ఒక పరకు సాగ అని మంత్రి చెప్పారు.

కంట్రాక్టర్ల దోపిడీ కారణంగా క్యాజువల్ లేబరు ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదని సభ్యులు విమర్శించారు.

హైదరాబాదులో నేడు

హైదరాబాద్ స్టేట్‌బ్యాంకి ఉద్యోగుల అసోసియేషన్ బిల్డింగులోని వ్యాయామశాలలో సాయంత్రం 6-30 గంటలకు కమ్యూనిస్టు నాయకులు డాక్టర్ రాజబహదూర్ గౌర్ "మినిజనరల్ ఎన్నికల ప్రాముఖ్యం" అనే అంశంపై ప్రసంగిస్తారు.

*

కమ్యూనిస్టు ఎంపీ శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ప్రెస్‌క్లబ్ భవనంలో ఉదయం 10 గంటలకు పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తారు.

రాజ్యసభ ఎన్నికలు

11 రాష్ట్రాలలో కాంగ్రెసు అభ్యర్థుల ఎంపిక

న్యూఢిల్లీ మార్చి

రాజ్యసభకు జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలకు 11 రాష్ట్రాలలో కాంగ్రెసు అభ్యర్థులను కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు ఎంపిక చేసింది.

ఇందులో ముగ్గురు కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్, అస్సాం, బీహార్, కర్నాటక, కేరళ, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెసు అభ్యర్థులను ఎంపికచేశారు.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, హిమాచల ప్రదేశ్‌లకు సంబంధించి రేపు ఎంపిక చేస్తారు.

నేడు ఎంపిక చేయబడిన వారిలో ముగ్గురు మంత్రులు శ్రీయుతులు కె ఎల్ రావు, కె వి రఘునాథరెడ్డి, రామ్ నివాస్ మిర్ధాలు. ఇటీవల మంత్రివర్గంలో చేరిన శ్రీ కె బ్రహ్మానందరెడ్డి కూడా ఎంపికయ్యారు.

ఆంధ్రప్రదేశ్‌నుండి 6 గురు అభ్యర్థులను ఎంపిక చేశారు.

వారు శ్రీయుతులు కె బ్రహ్మానందరెడ్డి, కె వి రఘునాథరెడ్డి, యం ఆనందం, యూసఫ్ సలీం, రొడామిస్త్రీ.

పారిశ్రామిక దేశాల ఆర్థికాభివృద్ధిలో పెద్దకోతపడే సూచన

లండన్, మార్చి 8

అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాల్లో ఈ ఏడాది ఆర్థికాభివృద్ధిలో మూడింట రెండు వంతులు కోత పడవచ్చని సాధికారమైన బ్రిటిష్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ పేర్కొంటోంది.

విదేశీ చెల్లింపు లోట్లు [illegible] పెరిగితే ఈ ప్రభుత్వాలు పోటీపడి దేశాల నుండి దిగుమతులు తగ్గించుకొనే దుస్థితి ఏర్పడకుండా ఉండాలంటే వెంటనే అంతర్జాతీయ ఒప్పందం జరగాలని పరిష్కారం సూచించింది.

గత సంవత్సరం ఈ పారిశ్రామిక దేశాల్లో 6 3 శాతం జరిగిన అభివృద్ధి ఈ ఏడాది 2 శాతానికి ఒక్కసారిగా పడిపోతుందని ఆ సంస్థ చెప్పింది.

ఆర్థిక సహకారాభివృద్ధి సంస్థ (ఓ ఇ సి డి) సభ్యదేశాలన్నిటిలోకి బ్రిటన్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. [illegible] అభివృద్ధి మైనస్ రెండున్నర [illegible] తిరోగమించింది. ఈ సంస్థ సభ్య దేశాల [illegible] వినిమయదార్ల కొనుగోలు శక్తి [illegible] పడిపోతుందని ఆ సంస్థ వెల్లడించింది.

కొలంబో, [illegible]

ఇక్కడికి 6745 కిలోమీటర్ల [illegible] దూరాన సముద్రంలో [illegible] జరిగిందని [illegible] తెలిపింది.

సోమరిపోతు రైల్వేబోర్డు

లోకసభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 7

రైల్వే బడ్జెటుపై నేటి లోకసభలో జరిగిన చర్చ సందర్భంగా రైల్వేబోర్డును ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

రైల్వే బోర్డు మోయరాని, తెల్లఏనుగని సోమరిపోతుగా తయారైందని కాంగ్రెసు పక్ష సభ్యులు శ్రీ ఆర్. పి. యాదవ్ విమర్శించారు. బోర్డు [illegible] అంతా తనచేసినట్లు చేస్తుంది. [illegible] చేసే పనుల్లా రైల్వే మంత్రిని అపఖ్యాతి పాల్జేయడమేనని ఆయన అన్నారు.

రైల్వే గార్డులకు సంబంధించి పే కమిషన్ సిఫార్సులు పెండింగ్‌లో ఉంచటం [illegible] రైల్వే మంత్రి చేసిన సూచనను రైల్వే బోర్డు ఖాతరు చేయలేదని శ్రీ యాదవ్ ఆరోపించారు. రైల్వే బోర్డు చర్యవలన గార్డులు నిబంధనల మేరకు పని ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నారని దీని పరిణామాలకు రైల్వేమంత్రి [illegible] అని ఆయన చెప్పారు.

రైల్వే బోర్డులో అనవసర వ్యయాన్ని బాగా తగ్గించవలసిన అవకాశం ఉన్నదని శ్రీ మధుదండవతే (సోషలిస్టు) పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు వ్యాగనులు

ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువగా వ్యాగన్లు కేటాయించాలని శ్రీ యస్ బి.పి.పట్టాభిరామారావు (కాం) కోరారు.

బల్గేరియా ప్రధానికి బెంగుళూరులో స్వాగతం

బెంగుళూరు మార్చి 7

బల్గేరియా ప్రధాని స్టాన్కో టోడరోవ్ బెంగుళూరు రాక సందర్భంగా విమానాశ్రయంలో బ్రహ్మాండమైన స్వాగతం లభించింది.

కోహిమా, మార్చి 7

నాగాలాండ్ నూతన శాసనసభ స్పీకరుగా శ్రీ కె ఎ కె దివా (యు డి యఫ్) నేడు ఎన్నికయ్యారు.

రాజ్యసభలో కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్యుద్ధం

గుజరాత్ శాసనసభను రద్దుచేయాలా లేదా అన్న సమస్యపై

న్యూఢిల్లీ, మార్చి 7

మొదట గుజరాత్ శాసన సభను రద్దు చేయాలా లేక మొదట సాధారణ పరిస్థితిని పునరుద్ధరించాలా అన్న విషయంపై నేటి రాజ్యసభలో ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది

రాష్ట్రంలో సాధారణ పరిస్థితిని పునరుద్ధరించిన అనంతరం మాత్రమే శాసనసభ రద్దుగురించి ఆలోచించవచ్చునని కాంగ్రెస్ సభ్యులు వాదించగా శాసనసభ రద్దు అయితేనే సాధారణ పరిస్థితి నెలకొంటుందని ప్రతిపక్ష సభ్యులు మరింత గట్టిగా వాదించారు

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన ఆమోదానికి హోంశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మోహిసిన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ వాగ్యుద్ధం జరిగింది

రాష్ట్రపతి పాలనను రద్దుచేయాలని జనసంఘం సభ్యులు శ్రీ కె పి మాథుర్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు

సాధారణ పరిస్థితి నెలకొంటున్న సూచనలు కానవస్తున్నాయని శ్రీ మొహసిన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ అన్నారు

శాసనసభ రద్దు ప్రతిష్టాకర సమస్య కాదు ఎన్నికలకి సంబంధించినదికాదు సాధారణ పరిస్థితి నెలకొన్నట్లయితే శాసనసభ రద్దుకోవడా అన్ని అంశాలను పరిశీలించవచ్చునని ఆయన అన్నారు.

వచ్చే సంవత్సరంలో రు. 3 కోట్లఖర్చుతో పోలీసులకు క్వార్టర్లు

విశాఖపట్నం మార్చి 7

వచ్చే ఆర్థిక సంవత్సరంలో రు. 3 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలోని పోలీసు ఉద్యోగులకు 5 వేల క్వార్టర్లు నిర్మించడం జరుగుతుందని ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సలామ్‌ఖాన్ నేడిక్కడ చెప్పారు.

రు. 18.4 లక్షల ఖర్చుతో నిర్మించిన 88 మందికి సరిపోయే గృహాలకి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సలామ్‌ఖాన్ పై విధంగా తెలిపారు

వచ్చే 7 సంవత్సరాలలో పోలీసులకాలనీలో ప్రతి ఒక్కరికి క్వార్టర్లు లభ్యమౌతాయని అన్నారు

నిక్సన్ రాజీనామాకు రాష్ట్ర గవర్నర్ల డిమాండ్

వాషింగ్టన్, మార్చి 7

అమెరికా అధ్యక్షుడి వ్యక్తిగత వ్యవహారాల మీదగా దేశాన్నంతా సంక్షోభంలో పడవేస్తున్నాయి కొంత్త అధ్యక్షుడు నిక్సన్‌ను నేరస్థుడుగా పరిగణించవచ్చో రాజీనామా చేయాలో మేలని ఉభయపార్టీలకు చెందిన కొందరు రాష్ట్ర గవర్నర్లు నేడు ప్రకటించారు

గవర్నర్ల శీతాకాల సమావేశానికి వచ్చినవారిలో అనేకులు నిక్సన్‌ను ఎలాగైనా పదవీ తొలగించాలని డిమాండ్ చేశారు

అధ్యక్షునిపైన నేరారోపణ చేస్తే దేశం తల్లక్రిందు అవుతుందని జాను బావం లేని నిక్సన్ రాజీనామాకు మొదట డిమాండ్ చేసిన మాచుసెట్స్ గవర్నర్ ఫ్రాన్సిస్ సార్జంట్ నేడు విలేకరులతో అన్నారు

సాధారణ భీమా ఉద్యోగులచే ఊరేగింపు

బొంబాయి మార్చి 7

అంగీకృత ప్రొండ్రెత్తెషన్ సతకాన్ని అమలుజరపాలని డిమాండ్ చేస్తూ నగరంలోని సాధారణ బీమా ఉద్యోగులంతా నేడు లంచ్ టైంలో ఆఫీసుల నుండి బయటికి వచ్చేశారు

ఆ తర్వాత వారు దక్షిణ బొంబాయిలో ఉన్న చర్చిగేట్ ఏరియాలోని భారత సాధారణ బీమా కార్పొరేషన్ కేంద్ర కార్యాలయంవద్దకు ఊరేగింపుగా వెళ్లారు

